GV MALL
shop & celebrate
TELANGANA | ANDHRAPRADESH | KARNATAKA



# ప్రజా రిపబ్లిక్

ప్రతి అక్షరం ప్రజల కోసం

స్మార్ట్ ఎడిషన్ AFTERNOON 2PM

సంపుటి (Volume): 1 + సంచిక (Issue): 82 + Published From: నంద్యాల (Nandyal) + పేజీలు 2 + https:www.prajarepublic.com + వెల - 1/-
గురువారం 24 అక్టోబర్ 2024
RNI No: APTEL/2023/87888
Andhrapradesh, Telangana, Kurnool, Vijayawada, Vishakapatnam, Tirupati, Ananthapuram, Rajamahedravaram, Guntur, Nellore, Srikakulam, Thadepallegudem, Kadapa, Ongole

## సీఎం చంద్రబాబు నివాసం వద్ద కొండచిలువ కలకలం

ఉండవల్లిలోని
సీఎం చంద్రబాబు నివాసం వద్ద
కొండచిలువ కలకలం రేగింది.



అమరావతి,అక్టోబర్ 24 (రిపబ్లిక్‌న్యూస్): ఉండవల్లిలోని సీఎం చంద్రబాబు నివాసం వద్ద కొండచిలువ కలకలం రేగింది. ఓ జంతువును మింగి మీడియా పాయింట్ వద్ద కొండచిలువ చనిపోయినట్లు అక్కడి వారు గుర్తించారు. వెంటనే సీఎం భద్రతా సిబ్బందికి సమాచారమిచ్చారు. కొండచిలువను అక్కడి నుంచి తొలగించేందుకు ఏర్పాటు చేశారు.

## మూసీ ప్రాజెక్టును కాంగ్రెస్ ఏటీఎంలా మార్చుకోవాలనుకుంటోంది: బండి సంజయ్

మూసీ నిర్వాసితుల ఇళ్ల కూల్చివేతలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు కేంద్రమంత్రి బండి సంజయ్ తెలిపారు.

హైదరాబాద్, అక్టోబర్ 24 (రిపబ్లిక్‌న్యూస్): మూసీ నిర్వాసితుల ఇళ్ల కూల్చివేతలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు కేంద్రమంత్రి బండి సంజయ్ తెలిపారు. మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టు పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతికి తెరలేపిందని ఆరోపించారు. "కాళేశ్వరం ప్రాజెక్టును భారాస ఏటీఎంలా వాడుకుంది. మూసీని కాంగ్రెస్ ఏటీఎంలా మార్చుకోవాలనుకుంటోంది. ఈ ప్రాజెక్టు పేరుతో రూ. లక్షన్నర కోట్లు అప్పు చేయడం దుర్మార్గం. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దారుణంగా ఉంది. వడ్డీల రూపంలో 10నెలల్లోనే రూ.60వేల కోట్లు చెల్లించారు. పాలకులు చేస్తున్న అప్పులతో ప్రజలపై భారం పడుతుంది. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం చేతులెత్తేసింది. మూసీ ప్రక్షాళనకు భాజపా వ్యతిరేకం కాదు. కాంగ్రెస్ దోపిడీ, పేదల ఇళ్ల కూల్చివేతకు మాత్రమే వ్యతిరేకం. రాష్ట్ర ప్రభుత్వ తీరుకు నిరసనగా శుక్రవారం ఇందిరాపార్కు వద్ద భాజపా ఆధ్వర్యంలో మహాధర్నా చేపడుతున్నాం" అని బండి సంజయ్ తెలిపారు.



## హైవేపై హాస్టల్ విద్యార్థుల ధర్నా .. భారీగా ట్రాఫిక్ జామ్

అనకాపల్లి జిల్లా ఎలమంచిలిలో బాలికల కళాశాల వసతి గృహం విద్యార్థులు రోడ్డుపై ధర్నాకు దిగారు.



ఎలమంచిలి, అక్టోబర్ 24 (రిపబ్లిక్‌న్యూస్): అనకాపల్లి జిల్లా ఎలమంచిలిలో బాలికల కళాశాల వసతి గృహం విద్యార్థులు రోడ్డుపై ధ ర్నాకు దిగారు. హాస్టల్లో భోజనం బాగోలేదంటూ పాత హైవేపై వంటావార్పు చేసి నిరసన తెలిపారు. విద్యార్థుల ఆందోళనతో భారీగా వాహనాలు నిలిచిపోయాయి. సుమారు కిలోమీటర్ ఆర్టీసీ బస్సులు, ఇతర వాహనాలు ఆగిపోయాయి. దీంతో ప్రయాణికులు అసహనం వ్యక్తం చేశారు. పోలీసులు అక్కడికి చేరుకుని విద్యార్థులతో మాట్లాడారు.



## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు దుర్మరణం

బాపట్ల జిల్లా అద్దంకి మండలం చిన్నకొత్తపల్లి శివారు శ్రీనివాస నగర్ వద్ద జరిగిన ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు దుర్మరణం చెందారు.

అద్దంకి, అక్టోబర్ 24 (రిపబ్లిక్‌న్యూస్): బాపట్ల జిల్లా అద్దంకి మండలం చిన్నకొత్తపల్లి శివారు శ్రీనివాస నగర్ వద్ద జరిగిన ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు దుర్మరణం చెందారు. స్థానికుల వివరాల ప్రకారం... నామ్ ఎక్స్ప్రెస్ రహదారిపై జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియాకు చెందిన వాహనం పల్నాడు జిల్లా నరసరావుపేట నుంచి ప్రకాశం జిల్లా పొదిలికి సిబ్బందితో వెళ్తున్నారు. ఇదే సమయంలో బల్లికురవ మండలం కొమ్మినేనివారిపాలెంకు చెందిన షేక్ మీరావలి (55), వి.కొప్పెరపాడుకు చెందిన షేక్ ఖాసిం సైదా(52) లు ద్విచక్ర వావానంపై వెళుతుండగా వీరికి ఆ వాహనం ఢీకొట్టింది. సుమారు 200 మీటర్లు ఈడ్చుకెళ్ళింది. ఘటన స్థలానికి 108 వాహనం రావడం ఆలస్యం కావడంతో ఇద్దరు దుర్మరణం చెందారు.



సంఘటనా స్థలాన్ని అద్దంకి పోలీసులు పరిశీలించారు. మృతిదేహాలను పోస్టుమార్టం అనంతరం అద్దంకి ఆసుపత్రికి తరలించారు.

## 2 లక్షల ఉద్యోగాలు కాదు.. ఉన్నవి తీసేస్తున్నారు: కేటీఆర్

165 మంది ఏఈవోలు, 20 మంది కానిస్టేబుళ్లను సస్పెండ్ చేయడం దారుణమని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు.

హైదరాబాద్, అక్టోబర్ 24 (రిపబ్లిక్‌న్యూస్): 165 మంది ఏఈవోలు, 20 మంది కానిస్టేబుళ్లను సస్పెండ్ చేయడం దారుణమని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. ఈమేరకు ఆయన 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు. కాంగ్రెస్ అంటే ఉద్యోగుల సంక్షోభ ప్రభుత్వం అని ఎద్దేవా చేశారు. అడ్డగోలు సాకులతో వారిని సస్పెండ్ చేశారని పేర్కొన్నారు. హక్కులు అడిగితే సస్పెండ్ చేస్తారా అని ప్రశ్నించారు. 2 లక్షల ఉద్యోగాల మాట అటుంచితే.. ఉన్న ఉద్యోగాలను తీసేస్తున్నారని విమర్శించారు. ఎల్లప్పుడూ ప్రభుత్వ ఉద్యోగులకు భారాస అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. సస్పెండ్ చేసిన వారిని తక్షణం విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు.



ఉద్యోగులతో చర్చలు జరిపి వారి సమస్యలు పరిష్కరించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

## అక్క అత్తింటివారు తిట్టారని యువతి ఆత్మహత్యాయత్నం

అక్క అత్తింటివారు తిట్టారన్న
మనస్తాపంతో ఓ యువతి
ఏలూరు మహిళా పోలీసు
స్టేషన్ వద్దఉన్న
మరుగుదొడ్డిలో ఉరేసుకొని
ఆత్మహత్యకు యత్నించారు.



ఏలూరు, అక్టోబర్ 24 (రిపబ్లిక్‌న్యూస్): నేరవార్తలు, న్యూస్టుడే: అక్క అత్తింటివారు తిట్టారన్న మనస్తాపంతో ఓ యువతి ఏలూరు మహిళా పోలీసుస్టేషన్ వద్దఉన్న మరుగుదొడ్డిలో ఉరేసుకొని ఆత్మహత్యకు యత్నించారు.పోలీసులు, కుటుంబ సభ్యుల కథనం మేరకు.. వట్లూరు శౌరీపురానికి చెందిన చొదిమెళ్ల శైలజకుపెదవేగి మండలం కవ్వగుంటకు చెందిన రమేశ్తో 2017లో వివాహమైంది. నెల రోజుల క్రితందంపతుల మధ్య గొడవ చోటుచేసుకుంది. భార్య పిల్లలను తీసుకుని శౌరీపురంలోని పుట్టింటికి చేరారు. శైలజ చెల్లి స్వరూప మహిళా పోలీసుస్టేషన్లో ఫిర్యాదు చేద్దామని, బావను మందలించి కాపురం సజావుగా జరిగేలా కౌన్సెలింగ్ ఇస్తారని ధైర్యం చెప్పారు. ఈ క్రమంలో బుధవారం ఏలూరు మహిళా పోలీసుస్టేషన్కు చేరుకొని అక్కతో ఫిర్యాదు ఇప్పించారు. దీంతో పోలీసులు శైలజ భర్త, అతని కుటుంబ సభ్యులను స్టేషన్కు పిలిపించారు. సమస్యను పెద్దల సమక్షంలో పరిష్కరించుకుంటామని, కొంత సమయం ఇవ్వాలని కోరడంతో పోలీసులు వారిని పంపేశారు. స్టేషన్ బయట స్వరూపను బావ రమేశ్, అతని కుటుంబ సభ్యులు మందలించారు. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన యువతి స్టేషన్ ప్రాంగణంలోని మరుగుదొడ్డిలోకి వెళ్లి చున్నీతో ఉరిబిగించుకోగా.. గమనించిన పోలీసులు ఆమెను కిందకు దించి తమ వాహనంలోనే సర్వజన ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్య సేవల నిమిత్తం విజయవాడ తీసుకెళ్లారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## బుద్ధా.. క్షమించు!

నవ్యాంధ్రప్రదేశ్ చిహ్నమైన ధ్యాన బుద్ధుడి
ప్రతిమలు నిరాదరణకు గురవుతున్నాయి.
పల్నాడు జిల్లా అమరావతిలోని సాంఘిక
సంక్షేమ వసతి గృహ ప్రాంగణంలోని
బురదలో పదుల సంఖ్యలో ప్రతిమలు
ఉండటం విచారకరం.



అమరావతి, అక్టోబర్ 24 (రిపబ్లిక్‌న్యూస్): నవ్యాంధ్రప్రదేశ్ చిహ్నమైన ధ్యాన బుద్ధుడి ప్రతిమలు నిరాదరణకు గురవుతున్నాయి. పల్నాడు జిల్లా అమరావతిలోని సాంఘిక సంక్షేమ వసతి గృహ ప్రాంగణంలోని బురదలో పదుల సంఖ్యలో ప్రతిమలు ఉండటం విచారకరం. అమరావతిలోని కృష్ణా నది ఒడ్డున గత తెదేపా ప్రభుత్వం 125 అడుగుల ధ్యాన బుద్ధ విగ్రహం ఏర్పాటు చేసింది. ఈ క్రమంలోనే ధ్యాన బుద్ధ ప్రాజెక్టు ప్రహరీకి నలుదిక్కులా బుద్ధుడి విగ్రహాలు ఏర్పాటు చేయాలనుకుంది. పెద్దసంఖ్యలో ప్రతిమలనూ చేయించింది. వాటిని అమరావతిలోని సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహంలో ఉంచింది. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రాజెక్టును పక్కన పెట్టింది. ప్రస్తుతం వసతి గృహ భవనం శిథిలావస్థకు చేరడంతో విద్యార్థులను దాన్నుంచి మరో చోటుకు తరలించారు. విగ్రహాలను అక్కడే వదిలేశారు. ఈ విషయమై పర్యాటకశాఖ ఈఈ శ్రీనివాసరావును అడగ్గా.. తాను బాధ్యతలు చేపట్టక ముందు నుంచే విగ్రహాలు అక్కడ ఉన్నాయని, ఏం జరిగిందో తెలుసుకొని, తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## తీవ్ర తుపానుగా మారిన 'దానా'

వాయవ్య బంగాళాఖాతంలో 'దానా' తీవ్ర తుపానుగా మారింది.
గడిచిన 6 గంటల్లో గంటకు 12 కిలోమీటర్ల వేగంతో కదులుతోంది.



విశాఖ, అక్టోబర్ 24 (రిపబ్లిక్‌న్యూస్): వాయవ్య బంగాళాఖాతంలో 'దానా' తీవ్ర తుపానుగా మారింది. గడిచిన 6 గంటల్లో గంటకు 12 కిలోమీటర్ల వేగంతో కదులుతోంది. పరదీప్ (ఒడిశా)కు 260 కిలోమీటర్లు, ధమ్రా(ఒడిశా)కు 290 కిలోమీటర్లు, సాగర్ ద్వీపానికి(బంగాల్) 350 కిలోమీర్ల దూరంలో తీవ్ర తుపాను కేంద్రీకృతమైంది. నేడు అర్ధరాత్రి నుంచి శుక్రవారం తెల్లవారుజాములోపు తీరం దాటే అవకాశం ఉంది. పూరీ-సాగర్ ద్వీపం మధ్య భితర్కనికా-ధమ్రా (ఒడిశా) సమీపంలో తీరం దాటే అవకాశముందని వాతావరణశాఖ తెలిపింది. మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని ఏపీ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ సూచించింది. భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పింది. తీవ్రతుపాను ప్రభావంతో ఉత్తరాంధ్రలో వాతావరణం మేఘావృతమై ఉంది. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ జిల్లాల్లోని తీర ప్రాంతం వెంట ఈదురుగాలులు వీస్తున్నాయి.

## దాచేపల్లిలో డయేరియా లక్షణాలతో ఇద్దరి మృతి

పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గం దాచేపల్లిలో ఇద్దరు వాంతులు విరేచనాలతో మృతిచెందగా మరో ఎనిమిది మంది ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.



దాచేపల్లి, అక్టోబర్ 24 (రిపబ్లిక్‌న్యూస్): పల్నాడు జిల్లా గూరజాల నియోజకవర్గం దాచేపల్లిలో ఇద్దరు వాంతులు విరేచనాలతోమృతిచెందగా మరో ఎనిమిది మంది ఆసుపత్రిలో క్సిత పొందుతున్నారు. దాచేపల్లి నగరపంచాయితీ పరిధిలో అంజనాపురం కాలనీలో రెండు రోజులుగా పలువురు వాంతులు విరేచనాలతో బాధపడుతున్నారు. స్థానిక ఆసుపత్రిలో చేరినా మేరుగవ్వకపోవడంతో పిడుగురాళ్ల ప్రైవేటు ఆసుపత్రిలో చేరారు. అందులో ఇద్దరి పరిస్థితి విషమించడంతో పిడుగురాళ్లనుంచి నరసరావుపేటకు తరలిస్తుండగా మార్గమధ్యలో మరణించారు. మృతులలో ఒకరు బండారి చిన్న వీరయ్య (65), మరోకరు తమ్మిశెట్టి వెంకటేష్(20) డిగ్రీ మూడో సంవత్సరం చదువుతున్నాడు. గురువారం ఉదయం వైద్య సిబ్బంది అంజనాపురంలో కాలనిలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి డయేరియా లక్షణాలతో బాధపడే వారిని గుర్తించి చిక్సిత అందజేయనున్నారు. కాలనీలో పారిశుద్ధ్యపనులు కూడా చేయడం ప్రారంభించారు.

printed and published by B.Nagendra on behaly of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501
EDITOR: B.NAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

# అట్లీ దృష్టిలో సమంత ఎప్పుడూ సూపర్ స్టారే: వరుణ్ ధావన్

సమంత వర్క్ కు అట్లీ కూడా అభిమానే అని వరుణ్ ధావన్ అన్నారు. సమంతతో కలిసి పని చేయడం చాలా సరదాగా ఉందని వరుణ్ చెప్పారు.




సమంత, వరుణ్ ధావన్ నటించిన వెబ్సిరీస్ 'సిటాడెల్: హనీ బన్నిస రాజ్ అండ్ డీకే దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సిరీస్ నవంబర్ 7 నుంచి అమెజాన్ ప్రైమ్ వేదికగా ప్రసారం కానుంది. ఈనేపథ్యంలో టీమ్ వరుస ఇంటర్వ్యూలతో ఆసక్తికర విషయాలు పంచుకుంటోంది. తాజాగా వరుణ్ ఓ మీడియాతో మాట్లాడుతూ.. కోలీవుడ్ స్టార్

దర్శకుడు అట్లీ కూడా సమంత వర్కు అభిమానే అని చెప్పారు.'సమంతను అట్లీ ఎన్నోసార్లు ప్రశంసించారు. ఆమెను 'ఫిల్మ్ స్టార్' అంటారు. మేము సమంత గురించి ఎప్పుడు మాట్లాడుకున్నా అట్లీ ఆమెను 'సూపర్ స్టార్' అనే పిలుస్తారు. తన వర్కు అట్లీ కూడా అభిమానే. సమంత అద్భుతమైన నటి. చాలా ప్రొఫెషనల్ గా ఉంటుంది. ఆమెతో కలిసి నటించిన కొన్ని సన్నివేశాలు చాలా సరదాగా అనిపించాయి. సినిమాపై మా ఇద్దరికి ఉన్న అభిరుచి

వల్ల మేం త్వరగా కనెక్ట్ అయ్యాం. మేమిద్దరం ఎప్పుడూ కొత్తగా ఏదైనా చేయాలనే ఆలోచనలోనే ఉంటాం' అని వరుణ్ ధావన్ అన్నారు. ఇదీ చదవండి: బాల్యాన్ని గుర్తుచేసుకుంటూ ఈ పాత్ర పోషించా: సమంత ఆరోగ్యం సహకరించకపోయినా షూట్కు వెళ్లేదాన్ని.. మయోసైటిస్ కారణంగా తాను ఈ వెబ్ సిరీస్ ను తిరస్కరించాలని అనుకున్నట్లు సమంత గతంలో చెప్పిన విషయం తెలిసిందే. తాజాగా దీనిగురించి మ-రోసారి మాట్లాడారు. 'ఈ స్క్రిప్ట్ చూశాక నేను చేయగలనా అనిపించింది. నేను ఇందులో చేశానంటే ఇప్పటికీ నమ్మలేకపోతున్నా. ఒక్కోరోజు ఆరోగ్యం సహకరించకపోయినా ఉదయం నాలుగు గంటలకే షూట్కు వెళ్లేదాన్ని. అప్పటినుంచి మధ్యాహ్నం వరకు యాక్షన్ సన్నివేశాల చిత్రీకరణలో పాల్గొనేదాన్ని. చాలా కష్టంగా గడిచేది. 'నువ్వు షూట్ చేయగలవా' అని రాజ్ ఎన్నోసార్లు అడిగారు. చేయలేనని చెప్పేదాన్ని. అయినా ఈ సిరీస్ పూర్తిచేశానంటే ఇప్పటికీ నాకు ఆశ్చర్యమే" అని సమంత షూటింగ్ రోజులను గుర్తుచేసుకున్నారు. యాక్షన్ థ్రిల్లింగ్ వెబ్ సిరీస్ గా 'సిటాడెల్: హనీ బన్నీ' రూపొందింది. ఇందులో సమంత హనీ పాత్రలో స్పై ఏజెంట్ గా కనిపించనున్నారు. ఇటీవల దీని ట్రైలర్ విడుదల చేయగా మంచి ప్రేక్షకాదరణను సొంతం చేసుకుంది. బాలీవుడ్ ప్రముఖులు కూడా ప్రశంసలు కురిపించారు. సిరీస్ విడుదల కోసం వేచిచూస్తున్నట్లు చెప్పారు.

రిపబ్లిక్ సినిమా CINEMA

# 'టాక్సిక్' టైటిల్ నా సలహానే.. ఎందుకు పెట్టామంటే: యశ్

తన తాజా చిత్రానికి 'టాక్సిక్' అనే పేరు పెట్టాలని తానే సూచించినట్లు యశ్ చెప్పారు. ఆ పేరు పెట్టడానికి గల కారణాన్ని వివరించారు.



యశ్ హీరోగా మలయాళ దర్శకురాలు గీతూమోహన్ దాస్ 'టాక్సిక్' చిత్రాన్ని తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. 'ఏ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్ అప్స్' అనేది దీని ట్యాగ్ లైన్. ఇటీవలే దీని షూటింగ్ ప్రారంభమైంది. తాజాగా ఓ మీడియా ఇంటర్వ్యూలో యశ్ మాట్లాడుతూ.. ఈ సినిమాకు 'టాక్సిక్' అనే టైటిల్ను తనే సూచించినట్లు చెప్పారు. ఆ టైటిల్ పెట్టడానికి గల కారణాన్ని వివరించారు. "పరిశ్రమలో ఇప్పటివరకు పిల్లల కోసం చాలా కథలు తెరకెక్కాయి. కానీ మేము ఈ సినిమాతో పెద్దలకు సందేశం ఇవ్వాలని నిర్ణయించుకున్నాం. అందుకే 'ఏ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్ అప్స్' అనే ట్యాగ్ లైన్ పెట్టాం. ప్రస్తుతం మనలో చాలామంది గందరగోళ పరిస్థితుల్లో ఉన్నాం. 'టాక్సిక్' అనే పదాన్ని ఎన్నో సందర్భాల్లో ఉపయోగిస్తాం. మనమందరం కూడా విషపూరిత పరిస్థితుల్లో జీవిస్తున్నాం అందుకే ఈ టైటిల్, ట్యాగ్లైన్ చాలా సందర్భోచితంగా అనిపించాయి. కథ వినగానే టైటిల్ సూచించా" అని యశ్ చెప్పారు.ఇదీ చదవండి: అట్లీ దృష్టిలో సమంత ఎప్పుడూ సూపర్ స్టారే: వరుణ్ ధావన్ దర్శకురాలు గీతూమోహన్ దాస్ గురించి యశ్ మాట్లాడుతూ.. ఆమెకు మాస్ పల్స్ తెలుసన్నారు. గతంలో ఆమె ఎలాంటి సినిమాలు చేశారు.. వాటి ఫలితమేంటి? అన్నది కాకుండా ప్రస్తుతం ఏం కథ చెప్పాలనుకుంటున్నారనేది మాత్రమే చూసినట్లు చెప్పారు. ఆమెకు సినిమా అంటే ప్యాషనని.. ఈ చిత్రంలో మహిళా పాత్రలు చాలా ఉన్నాయని వెల్లడించారు. ఆ హీరోయిన్ల వివరాలు త్వరలోనే ప్రకటిస్తామన్నారు. యశ్ 19వ చిత్రంగా 'టాక్సిక్ తెరకెక్కుతుంది. వచ్చే ఏడాది ఏప్రిల్ 10న ప్రేక్షకుల ముందుకురానుంది. 'కేజీఎఫ్' సిరీస్ విజయాల తర్వాత యశ్ నుంచి వస్తున్న సినిమా కావడంతో దీనిపై ఇప్పటికే ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. బాలీవుడ్ నటి తారా సుతారియా ఇందులో భాగమయ్యారంటూ జరిగిన ప్రచారాన్ని తాజాగా ఆమె ఖండించారు. కథానాయికలుగా నలుగురు హీరోయిన్ల పేర్లు తెరపైకి వచ్చాయి. మొదట సాయిపల్లవి పేరు బయటకురాగా.. ఆ తర్వాత కరీనాకపూర్, శ్రుతిహాసన్, కియారా అద్వాణీల పేర్లు వైరలయ్యాయి. ఈవిషయంలో అధికారిక ప్రకటన కోసం అందరూ ఎదురుచూస్తున్నారు.

## చరిత్రలో నేటి ప్రత్యేకత

- 1632 : మైక్రోబయాలజి పితామహుడు వాన్ లీవెన్హెూక్ జననం.(మ.1723)
- 1947 : ఐక్యరాజ్యసమితి దినోత్సవం
- 1972 : ప్రపంచ అభివృద్ధి సమాచార దినోత్సవం
- 1988 : ప్రపంచ పోలియో దినోత్సవం
- 1577 : నాలుగో సిక్కు గురువైన గురు రాందాస్ అమృత్సర్ నగరాన్ని స్థాపించాడు.
- 1851 : కలకత్తా, డైమండ్ హార్బర్ ల మధ్య భారత దేశపు మొదటి టెలిగ్రాఫ్ లైను ప్రారంభమయింది.
- 1914 : సంఘసేవకురాలు, రాజ్యసభ సభ్యురాలు లక్ష్మీ సెహగల్ జననం.(మ.1996)
- 1953 : రంగస్థల కళాకారిణి నర్రా విజయలక్ష్మి జననం.
- 1966 : రష్యాకు చెందిన యూదు వ్యాపా-రవేత్త రోమన్ అబ్రమోవిచ్ జననం.
- 1974 : భారత మాజీ క్రికెట్ క్రీడాకారుడు గగన్ ఖోడా జననం.
- 2008 : భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) చేపట్టిన మానవ రహిత చంద్రయాన కార్యక్రమము చంద్రయాన్ ప్రయోగం.
- 2013 : నేపథ్య గాయకుడు మన్నా డే మరణం.


లీవెన్హెూక్


ఐక్యరాజ్యసమితి దినోత్సవం



పోలియో దినోత్సవం


అమృత్సర్


కలకత్తా


లక్ష్మీ సెహగల్


రోమన్ అబ్రమోవిచ్


గగన్ ఖోడా



మానవ రహిత చంద్రయాన


మన్నా డే

రిపబ్లిక్ స్పోర్ట్స్ SPORTS

# కివీస్ తో రెండో టెస్టు.. భారత్ మూడు మార్పులు చేయడంపై సన్నీ కీలక వ్యాఖ్యలు

న్యూజిలాండ్ రెండో టెస్టులో భారత్ విజయమే లక్ష్యంగా బరిలోకి దిగింది. అందుకోసం తొమ్మిదో నంబర్ వరకు బ్యాటింగ్ చేసేలా తుది జట్టును ఎంపిక చేసింది.



పుణె వేదికగా న్యూజిలాండ్తో రెండో టెస్టులో భారత్ మూడు మార్పులతో బరిలోకి దిగింది. మొదటి మ్యాచ్లో బ్యాటర్గా విఫలమైన కేఎల్ రాహులు పక్కన పెట్టింది. స్పిన్ ఆల్రౌండర్ వాషింగ్టన్ సుందర్కు జట్టులో చోటు కల్పించింది. సిరాజ్ మెరుగైన ప్రదర్శన చేయకపోవడంతో ఆకాశ్ దీప్ను తీసుకొచ్చింది. అయితే, ఒక్కసారిగా మూడు మార్పులు చేయడంపై క్రికెట్ దిగ్గజం సునీల్ గావస్కర్ కీలక వ్యాఖ్యలు చేశాడు. భారత్ ఆందోళనకు గురైనట్లు అనిపిస్తోందని పేర్కొన్నాడు. "టీమిండియా వ్యూహం ఏంటో అర్థం కావడం లేదు. తొలి టెస్టు ఓటమి అనంతరం కంగారుపడుతున్నట్లు అనిపిస్తోంది. ఒకేసారి మూడు మార్పులతో బరిలోకి దిగింది. ఇలాంటి ఛేంజెస్ కేవలం ఎవరైనా గాయాల బారిన పడినప్పుడు మాత్రమే జరుగుతుంటుంది. మరీ ముఖ్యంగా భారత్ తన బ్యాటింగ్ విభాగంపై ఆందోళనతో ఉన్నట్లుగా ఉంది. అందుకోసం వాషింగ్టన్ సుందర్ను అదనంగా తీసుకుంది. నేను మాత్రం కుల్దీప్ యాదవ్కే కట్టుబడి ఉండేవాడిని. న్యూజిలాండ్ జట్టులో ఎక్కువ మంది ఎడమ చేతివాటం బ్యాటర్లు ఉన్నప్పటికీ.. కుల్దీప్ నాణ్యమైన బౌలింగ్ చేయగలడు" గావస్కర్ వెల్లడించాడు. అలా అనిపించడం లేదు: సైమన్ డౌల్ "భారత్ పానిక్ బటన్ ను నొక్కిందని అనుకోవడం లేదు. కానీ, మార్పులు చేయడం మాత్రం నన్ను ఆశ్చర్యానికి గురి చేసింది. మ్యాచ్కు ముందు ప్రెస్ కాన్ఫరెన్సో ఆటగాళ్లకు మద్దతుగా మాట్లాడిన కెప్టెన్, కోచ్ జట్టు ప్రకటనలో మాత్రం విభిన్నమైన నిర్ణయం తీసుకున్నారు. సుందర్ దేశవాళీ క్రికెట్లో భారీగా పరుగులు చేశాడు. అశ్విన్ బౌలింగ్ మేనేజ్మెంట్ సంతృప్తిగా లేదా? ఎందుకంటే రెండో ఆఫ్ స్పిన్నర్ను తీసుకురావాల్సిన అవసరం లేదు. బ్యాటింగ్ ఆర్డర్ మరింత డెప్త్ గా ఉండాలనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు అనించింది" అని కివీస్ మాజీ ఆటగాడు సైమన్ డౌల్ వ్యాఖ్యానించాడు.

## ఆరోగ్యం

# మఖానా తింటే గుండె సమస్యలు, అధికబరువు దూరం.. ఎలా తినాలంటే



ఫూల్ మఖానా.. వీటిని మనం స్నాక్స్లా, ఫ్రై చేసుకుని సైడ్ డిష్, ఉడికించుకుని, డెజర్ట్స్లా చేసుకుని తింటారు. ఈ మఖానాలో ప్రోటీన్స్, కార్బోహైడ్రేట్స్, యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉంటాయి. వీటితో పాటు పోషకాలు ఎక్కువగా ఉంటాయి. ఇందులో పిండి పదార్థాలు, కాల్షియం, మెగ్నీషియం, ఐరన్, ఫాస్పరస్ పుష్కలంగా ఉంటాయి. ఇవన్నీ ఆరోగ్యానికి చాలా మంచివి. ఎముకల ఆరోగ్యానికి మఖానాలోని కాల్షియం హెల్ప్ చేస్తుంది. రక్తపోటు తగ్గిస్తుంది. దీంతో పాటు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో హెల్ప్ చేస్తుంది. మెగ్నీషియం శరీరంలోని జీవక్రియ ప్రతిచర్యలకు అవసరం. ప్రోటీన్ సంశ్లేషణ, కండరాల సంకోచాలు, నరాల పనితీరు అన్నింటికీ మెగ్నీషియం హెల్ప్ చేస్తుంది.



### బరువు తగ్గడం..



మఖానాలో ఎక్కువగా ఫైబర్ ఉంటుంది. వీటిని తీసుకోవడం వల్ల ఆటోమేటిగ్గా బరువు తగ్గుతుంది. ఇందులోని ప్రోటీన్ కారణంగా ఫుడ్ క్రేవింగ్స్ తగ్గుతాయి. ఆకలి కంట్రోల్ అవుతుంది. ఫైబర్ మీ జీర్ణవ్యవస్థ నెమ్మదిగా పనిచేసేలా చేస్తుంది. దీంతో తక్కువగా తింటారు. బరువు, బెల్లీ తగ్గుతుంది.

### బ్లడ్ షుగర్ లెవల్స్..

కొన్ని అధ్యయనాల ప్రకారం మఖానా తింటే బ్లడ్ షుగర్ లెవల్స్ బ్యాలెన్స్ అవుతాయి. ఎలుకల్లో జరిగిన అధ్యయనాల ప్రకారం షుగర్ ఉన్న ఎలుకలకి మఖానా ఎక్స్ట్రాక్ట్స్ ఉన్న సప్లిమెంట్స్ అందించడం వల్ల రక్తంలో షుగర్ కంట్రోల్ అయిందని తేలింది. దీని కారణంగా యాంటీ ఆక్సిడెంట్ ఎంజైమ్ కూడా పెరిగినట్లు తేలింది.మరో అధ్యయనం ప్రకారం మఖానా సీడ్స్ తిన్న ఎలుకల్లో బల్డ్ షుగర్ లెవల్స్, ఇన్సులిన్ స్థాయిలు మెరుగ్గా ఉన్నాయని తేలింది. వీటి కారణంగా బల్డ్ షుగర్ లెవల్స్ కంట్రోల్ చేసేందుకు మఖానా ఎక్స్ట్రాక్ట్ హెల్ప్ చేస్తుందని తేలింది. అయితే, ఇది మానవులకి హెల్ప్ చేస్తుందనే విషయంలో మరిన్ని అధ్యయనాలు అవ-సరం.




### గుండె ఆరోగ్యం..




ఇందులోని యాంటీ ఆక్సిడెంట్స్ గుండె సమస్యలు, టైప్ 2 డయాబెటిస్ నుండి కాపాడతాయి. కొన్ని అధ్యయనాల ప్రకారం, మఖానా గుండె ఆరోగ్యానికి చాలా మంచిది. నాన్ ఫ్యాటీ లివర్ ఉన్న ఎలుకలపై 4 వారాల పాటు కొనసాగిన అధ్యయనంలో మఖానా ఎక్స్ట్రాక్ట్స్ తీసుకున్న ఎలుకల్లో కొలెస్ట్రాల్ లెవల్స్, ట్రై గ్లిజరైడ్ లెవల్స్ తగ్గి గుండె సమస్యలు తగ్గినట్లు తేలింది. కాబట్టి, ఈ గింజలు గుండె ఆరోగ్యానికి చాలా మంచిదని నిపుణులు చెబుతున్నారు.

### గౌట్ సమస్యలు దూరం..



మఖానాలో యాంటీ ఆక్సిడెంట్స్ ఉంటాయి. ఇవి మన బాడీలోని ఫ్రీ రాడికల్స్ని దూరం చేస్తాయి. ఇందులో ముఖ్యంగా గల్లిక్ యాసిడ్, క్లోరోజెనిక్ యాసిడ్, ఎపికాటెచిన్ వంటి యాంటీ ఆక్సిడెంట్స్ ఉంటాయి. యాంటీ ఆక్సిడెంట్స్ మంటను తగ్గిస్తాయి. దీంతో రుమటాయిడ్ ఆర్థరైటిస్, గౌట్, సోరియాసిస్, ఇన్ఫ్లమేటరీ ప్రేగు సమస్యలు దూరమవుతాయి.

### ఎలా తీసుకోవచ్చు..



ఈ మఖానాని మనం ఎలా అయినా తీసుకోవచ్చు. ఇది మైల్డ్ ఫ్లేవర్ ఉంటుంది. కాబట్టి, చాలారకాల వంటల్లో వాడుకోవచ్చు. వీటిని కాస్తా రోస్ట్ చేసి మీకు ఇష్టమనుకుంట ఉప్పు కారం, పసుపు, బ్లాక్ పెప్పర్ వేసుకుని తినొచ్చు. అదే విధంగా, వీటిని మనం కర్రీలో కలుపుకోవచ్చు. భేల్ పూరీ, పఫ్డ్ రైస్, పీనట్స్, చట్నీస్, వెజిటేబుల్ ఇలా ఏ కాంబినేషన్తో అయినా తీసుకోవచ్చు. వీటిని ఖీర్లా చేసుకోవచ్చు. అదే విధంగా రైస్ పుడ్డింగ్లో వేసుకుని తినొచ్చు.

**గమనిక:** ఆరోగ్య నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. ఇవి పాటించడం వల్ల ఫలితాలు అనేవి వ్యక్తిగతం మాత్రమే. వీటిని పాటించే ముందు డైటీషియన్ని సంప్రదించడమే ఉత్తమ మార్గం. గమనించగలరు.